# మనం రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

సోమవారం | 27 | నవంబర్ | 2023 | పేజీలు : 5




మోడీ నాయకత్వంలో భారతదేశం కీర్తి ప్రతిష్ఠలు పెరిగాయి



కుత్బుల్లాపూర్ రోడ్ షోలో పాల్గొన్న యుపీ సీఎం యోగి

5

# అభివృద్ధి పట్టని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు

## ఎన్నికలు వస్తే పోటీ చేయటం తప్ప ఆ నేతలకు సమస్యలు తెలియవు... ప్రజలకు కనిపించరు

### చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటా... మహేశ్వరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ముందుకెళ్తా : సబితా ఇంద్రారెడ్డి



**రంగారెడ్డి బ్యూరో/మహేశ్వరం,నవంబర్ 26 (మనం న్యూస్) :** ఆర్‌కె పురం డివిజన్ ఎన్‌టిఆర్ నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి .ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తప్పక గెలిపిస్తామని నినదించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన యువత, మహిళలు, ప్రజలు సబితా ఇంద్రారెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. వారందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి, బిఆర్ఎస్

– *మిగతా 2లో..*

## జననేతకి జన్మదిన శుభాకాంక్షలు

### ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 26 (మనం న్యూస్) : బండారి లక్ష్మారెడ్డి ఈ పేరు ఉప్పల్ నియోజకవర్గంలో తెలియని వారు వుండరు. బిఎల్ఆర్ అంటే బ్రాండ్.. ఆపద వచ్చింది అంటే గుర్తుకు వచ్చే పేరు బిఎల్ఆర్ ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతోనే 2014 వ సంవత్సరంలో బిఎల్ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. కుల మత రాజకీయాల కతీతంగా మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే దృక్పథంతోని ట్రస్ట్ ముందుకు సాగుతుందని, ట్రస్ట్ యొక్క లక్ష్యం... విద్య, వైద్యం, క్రీడలు, పేద విద్యార్థుల పిల్లల చదువుల కొరకు ఫీజులు, నిరుద్యోగులకు ఉచిత కోచింగ్, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉండటమే ట్రస్ట్ యొక్క లక్ష్యం.

– *మిగతా 2లో..*

## ఎంఐఎం చేతిలో బీజేపీ, బీఆర్ఎస్‌లు కీలుబొమ్మలు

### ఆ పార్టీని ఓడించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉంది

### సైదాబాద్ డివిజన్ పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



4

## అభివృద్ధి పట్టని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు

(మొదటిపేజీ తరువాయి)



మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలో మానవీయ కోణంలో ఆలోచించి అనేక పథకాలు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు.ఇప్పటికే అమలవుతున్న కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు సమాజంలో అనేక మార్పులకు కారణం అయ్యాయన్నారు. దేశంలోనే మొదటిసారి రైతు బంధు,రైతు భీమా పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగగా మార్చారన్నారు.ఇవేవీ ఎన్నికల వాగ్దానాలు కావాని అందరి సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు అన్నారు.వీటిని మరల అధికారంలోకి వస్తే రైతు బంధు 16 వేల వరకు పెంచుతామని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారని సబితా ఇంద్రారెడ్డి గారు గుర్తు చేసారు.ఇన్నాళ్లు పాలించిన పార్టీలు ఇవేమీ చేయకున్న నేడు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయటం సబబు కాదన్నారు.రైతు భీమా స్ఫూర్తితో బతుకుకు ఆర్థిక భరోసా కలిపిస్తూ 93 లక్షల మందికి 5 లక్షల భీమా సౌకర్యం, పేద మహిళలకు 3 వేలు ఆర్థిక సహాయం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి అనేక పథకాలకు హామీ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది అంటే అది కేసీఆర్ కేటీఆర్ వల్లే సాధ్యమైందని మంత్రి సబితమ్మ అన్నారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలిస్తేనే ప్రజా పాలన వస్తుందని ,నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గములో ఆసరా పెన్షన్లు 576 కోట్లు,కళ్యాణాలక్ష్మి కింద 108 కోట్లు,షాది ముబారక్ పథకంతో 51 కోట్లు,ముఖ్యమంత్రి సహాయనిది తో 15 కోట్ల సహాయం చేసినట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఎల్ బి నగర్ ప్రాంతం తెలంగాణ రాకముందు ఎట్లా ఉండేనో ఇప్పుడు ఎలా మారిందో చూడాలన్నారు. హైదరాబాద్ మహనగరాన్ని విశ్వనగరంగా మారుస్తున్నట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు.రానున్న కాలంలో శివారు ప్రాంతాల వరకు మెట్రో పొడిగింపుతో రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పడతాయన్నారు.మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్, నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గములో 176 కోట్ల రూపాయల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు. 1200 కోట్లతో కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,10 కోట్లతో జల్ పల్లిలో 30 పడకల ఆస్పత్రి,6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, 16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# జననేతకి జన్మదిన శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

### నిత్యం ప్రజల్లో ఉంటూ... సేవలతో ఆదుకుంటూ

ప్రస్తుత పోటీ ప్రపంచంలో సేవ మార్గాన్ని ఎంచుకునేవారు కొద్దిమంది ఉంటారు.. వ్యాపారమో, ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని బాగా చూసుకోవాలని, ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలని కోరుకునే వారే ఎక్కువ ప్రజాసేవకే అంకితమై పనిచేసేవారు అతి కొద్ది మంది మాత్రమే.... బండారి లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి ట్రస్టు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అనేక సేవలు అందిస్తూ ముందుకు సాగుతు., నిత్యం ప్రజల్లోనే ఉంటూ....

### అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యం

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అనేకమంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుకొచ్చి అనేక కార్పొరేట్ ఆసుపత్రులలో వారికి వైద్యం అందేలా కావలసిన చర్యలను చేపడుతూ ప్రత్యేకంగా, మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తూ పరీక్షలు, వైద్యుల ఫీజులు, మందులకు అయిన ఖర్చులను ట్రస్ట్ ద్వారా ద్వారా చెల్లిస్తారు.

### పేదింటి విద్య కుసుమాలకు బిఎల్ఆర్ ట్రస్ట్ బాసట

ఉప్పల్ నియోజకవర్గంలోని ఏ డివిజన్ పరిధిలోని విద్యార్థులపై కాకుండా దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అభ్యున్నతికి బిఎల్ఆర్ ట్రస్ట్ తోడ్పాటు అందిస్తుంది. పేద విద్యార్థులకు విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించడం, వసతి, ఫీజులు చెల్లించడం వంటి సమస్యలను తెలుసుకోవటం.. బండారి వి లక్ష్మారెడ్డి పేద విద్యార్థులకు ఫీజులు, నివాస సౌకర్యాలు కల్పిస్తూ, అవసరమైన సలహాలు సూచనలు ఇస్తూ ఆర్థికంగా తోడ్పాటున అందిస్తుంది. విద్యార్థులకు, క్రీడాకారులకు,నిరుద్యోగులకు, ఆపద లో ఉన్న పేద ప్రజలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, పేద ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం, దివ్యాంగులకు అండగా నిలవడం, ప్రతి వేసవికాలంలో దాహార్తిని తీర్చే చలివేంద్రాలను ఏర్పాటు చేయటం,కుల, మతాలకు అతీతంగా బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆధ్యాత్మిక సేవలలో కూడా ముందుంటూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సేవలందించే బాంధవుడు బండారి లక్ష్మారెడ్డి...

### సర్వమత సమానత్వం ఆయన అభిమతం

### దళిత సంఘాలకు అండగా...

ఉప్పల్ నియోజకవర్గంలో బిల్ఎల్ఆర్ ట్రస్టు చారిటబుల్ ద్వారా కులమతలకే కాదు రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తూ, అందరి మనోభావాలను గౌరవిస్తూ, అన్ని మతాల పండుగలు, ప్రత్యేక పర్వదినాలు, రకరకాల ఉత్సవాలకు కావలసిన సౌకర్యాలు, దుస్తులు, కానుకలను అందజేస్తూ ప్రత్యేకంగా నిలుస్తుంది.

### అంబేద్కర్, జగజ్జీవన్ రామ్‌ల విగ్రహాల ఏర్పాటు...

దళిత సంఘాల నేతలకు, వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతూ, ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఇటీవల హెచ్ బి కాలనీలోని కైలాసగిరి చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నేతలు నిర్ణయించారు. అందుకు సహకరించాలని బిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డిని కోరగా, విగ్రహాలను ఇప్పించడంతోపాటు, కావలసిన ఇతర సహాయ సహకారాలను ఆయన అందజేసి, విగ్రహాల ఆవిష్కరణోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ,బండారి లక్ష్మారెడ్డి, పలువురు దళిత నేతలు ఘనంగా ఆవిష్కరించారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో... బహుజన నాయకుడు తెలంగాణలో పరాయి రాజుల పాలనపై దండెత్తాడు. జమీందారులు, తాబేదారులు, భూస్వాములు చేసే దురాగతాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు.. ఆయన స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాప్రా సర్కిల్ హెచ్ బీ కాలనీలో డివిజన్ పరిధిలోని గౌడ సంఘం నేతలు పాపన్న విగ్రహం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి, బండారి లక్ష్మారెడ్డిని కలవగా వెంటనే స్పందించి పాపన్న విగ్రహాన్ని తయారు చేయించి అందజే శారు. ఇటీవల హెచ్‌బి కాలనీ ఫేజ్1లోని ఎన్టీఆర్ చౌరస్తాలో పాపన్న విగ్రహావిష్కరణను కోలాహ లంగా నిర్వహించారు.



### మహిళా సాధికారతకు బిఎల్ఆర్ పెద్ద పీట

ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ కాలనీల కు చెందిన పేద మహిళలు తమ కాలపై తాము నిలబడేలా స్వయం సమృద్ధి సాధించేలా బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుంది. వారిని అన్ని రంగాల్లో నిపుణులుగా తీర్చిదిస్తుంది. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, సంచుల తయారీ, ఉపాధి కోర్సుల్లో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ను ఇస్తూ ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తుంది. కుటీర పరిశ్రమలు పెట్టుకునేలా ప్రోత్సహిస్తూ.. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం కమ్యూనిటీ హాల్ లో మహిళ లకు పలు ఉపాధి కోర్సులో శిక్షణ ఇస్తూ, ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మహిళలకు బండారి లక్ష్మారెడ్డి పలు రకాల ప్రోత్సా హకాలు అందజేస్తారు.

### మహిళల కోలాటం బృందానికి అండగా

హెచ్ బీ కాలనీలోని మహిళా కోలాటం బృందానికి 50 మంది సభ్యులు కలిగిన ప్రత్యేక స్థానం ఉంది. పండుగలు ఉత్సవాల సమయంలో రాష్ట్రంలోని నలుమూలలా తిరుగుతూ కోలాటం నిర్వహిస్తుంటారు. ఈ బృందానికి కోలాటం నిర్వహణ కోసం ఇటీవల బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆడియో ఎక్విప్ మెంట్ ను సమకూర్చారు.

### ఆపన్నులను ఆదుకుంటూ

హెచ్ బీ కాలనీ డివిజన్ ఇందిరా నగర్ కు చెందిన బాలకృష్ణ, లావణ్య లది నిరుపేద రజక కుటుంబం వృత్తిని నమ్ముకున్న వీరికి ఇస్త్రీ దుకాణం పెట్టుకునేందుకు బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందించి, వారి కాళ్లపై వారు నిలబడే తోడ్పాటు అందించారు. మంగాపురంలోని ఆరెకటిక సామాజిక వర్గానికి చెందిన మోహన్ తెలంగాణ ఉద్యమకారుడు. తన ఉపాధి కోసం మాంసం దుకాణం ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నారు. అతని దుకాణానికి ఉపయోగపడే కొత్త శీతల యంత్రాన్ని (ఫ్రిజ్)ను ఏర్పాటు చేసి అందజేశారు.

నవోదయ నగర్‌కు చెందిన గంధం సత్యనారాయణ, స్వర్ణలత దంపతులది నిరుపేద కుటుంబం వారి కూతురు సంగీత వివాహం నిశ్చయమై, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుమార్తె వివాహానికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు.

నవోదయ నగర్ కాలనీకే చెందిన మరో పేద కుటుంబం భూపతి నరసింహులు, లక్ష్మి దంపతుల కుమార్తె రేణుక వివాహానికి కూడా తోడ్పాటును అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.

ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల పరిధిలో అనుకోకుండా ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన ఎంతోమంది పేద కుటుంబాలకు మానవత్వంతో దహన సంస్కారాలకు 10 వేల రూపాయల ను ఆర్థిక సహాయం అందజేసి వారికి అండగా నిలుస్తాడు

ఇవన్నీ చూసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. పాదయాత్రతో దూసుకుపోతున్న బిఎల్ఆర్‌ని ప్రజలు ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు బ్రహ్మరథం పడుతున్నారు.

## 6 గ్యారంటీలతో బిఆర్ఎస్‌లో గుబులు: దేప భాస్కర్ రెడ్డి

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 26 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలతో బిఆర్ఎస్ పార్టీలో గుబులు పట్టుకుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం శాసనసభ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా రామకృష్ణపురం, సరూర్ నగర్ డివిజన్‌లలో గడపగడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మేజరిటీతో గెలిపించాలని దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డిలు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందన్నారు. ఇచ్చిన హామీలను వందరోజులు అమలు



చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, బోని శంకర్, మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రవీంద్ర (హైటెక్ రాము), ఏ వి రావు, పగడాల శ్రీశైలం,అక్బర్, పపీ రెడ్డి కళ్యాణ్ యాదవ్,నాభి,ఇస్మాయిల్,పింటు, సలీం, అలీ, శ్రీశైలం రవళి, శుషిల, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (మనం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల డివిజన్ పరిధిలో ఆదివారం ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసిన తెలంగాణ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థి,కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మి దిన్నర సంవత్సరాల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అంతేకాక తెలంగాణా అగ్ని క్షత్రియ కులస్థుల సమస్యలను రానున్న రోజుల్లో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వము ఏర్పాటుచేసుకుని పరిష్కరించకుందామన్నారు. సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ సంక్షేమ సంఘం అద్యక్షులు తమ్ము వెంకటేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సీగు హేమ సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి చిప్పల రామకృష్ణ, కోశాధికారి రాంబుడ్డి శాంతారావు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

- చిలుక ఉపేందర్ రెడ్డి



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 26 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ జన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి మద్దతుగా ఆర్కే పురంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నిరుద్యోగులను నిండా ముంచిందని, నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ కూడా నెరవేర్చలేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రణాళికతోనే ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సిద్ధమైందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇచ్చి ఓటు వేయాలని కోరారు.

# పేదల అభ్యున్నతిని కోరేది కాంగ్రెస్ పార్టీ

- ఎంఐఎంకు ఓటమి భయం పటుటకుంది
- కాంగ్రెస్ కేంద్ర నాయకుడు కన్నయ్య కుమార్



**మలక్‌పేట్, నవంబర్ 26 (మనం న్యూస్):** పేదల అభ్యున్నతి కోసం పాటుపడేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ కమిటీ నాయకుడు కన్నయ్య కుమార్ అన్నారు. మలక్పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ను గెలిపించాలని కోరుతూ ఆయన శనివారం ఓల్డ్మలక్పేట్, అక్బర్బాగ్ డివిజన్లలో రాత్రి జరిగిన జల్సా(బహిరంగ సభ)లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం కాంగ్రెస్ పోరాడుతుందని, తమ వారికి దేశ సంపదను బీజేపీ దోచిపెడుతుందని ఆరోపించారు. బీజేపీతో దోస్తీ చేస్తూ ఇక్కడ బీఆర్ఎస్, ఎంఐఎంలు పేదలను దోచుకునేందుకు పోటీ పడుతున్నాయని విమర్శించారు. విద్యావంతుడు యువకుడైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మీకు నీడగా ఉంటాడని అన్నారు. ఓల్డ్సిటీలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారు, ఉన్నత విద్యలో ఉన్నారనే విషయాన్ని ఆలోచించండి, పేదలు చదువుకుంటే మన పప్పులు ఉడకవని ఎంఐఎం భావిస్తూ, పేదలకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించాడు. పేదరికంతోనే మైనార్టీలు ఉండాలని, అప్పుడు చెప్పినట్లు తమ చేతిలో ఉంటారని అభివృద్ధికి దూరం మిమ్మల్ని ఉంచుతున్నారని, ఎంఐఎం కుట్రలను ఛేదించండి, ధైర్యంగా వచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పటుటకుందన్నారు. పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ మాట్లాడుతూ ఇళ్లు కట్టుకోవాలంటే మున్సిపల్ కార్యాలయానికి వెళ్లరని ఎంఐఎం ఎమ్మెల్యే బాలాల ఇంటికి వెళ్తారని, బలాలనే భవనాలకు అనధికారికంగా అనుమతిలిస్తారని ఆరోపిం చారు. ప్రజలు పన్నులు చెల్లిస్తుంటే ప్రభుత్వ ఉద్యోగులు వాటిని జీతంగా తీసుకుంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, కాని మలక్పేట్లో బలాల ప్రభుత్వం నడుస్తుందన్నారు. బబాలనే సమస్య సృష్టిసారు, తానే ఆ సమస్యను పరిష్కరించినట్లు నటిస్తున్నాడని ఆరోపించారు. తాము పాదయాత్రకు అనుమతులు తీసుకొని ప్రచారం చేస్తే అడ్డంకులు సృష్టిస్తారు, రాష్ట్రమంతా అన్ని రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకుంటున్నారు, మలక్పేట్లో మాత్రం పోలీసులు ఎమ్మెల్యే చెప్పు చేతులో ఉంటూ పనిచేస్తున్నారు. ప్రజలను భయపెట్టి గెలువాలని ఎంఐఎం భావిస్తోంది, ఎంఐఎంను ఢీకొనేది కాంగ్రెస్ పార్టీ అని నమ్మకం ప్రజలలో వచ్చింది. ఈ సారి ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించనున్నారు, అదే విషయం ఎంఐఎం పార్టీ అభ్యర్థికి తెలిసిపోయింది, ఇంకా అడ్డంకులు సృష్టించి తమను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఇక ఎంఐఎం ఆటలు సాగవని, ప్రజలు మాకు అండగా ఉన్నారన్నారు. ఓల్డ్మలక్పేట్ను గోల్ మలక్పేట్గా, అక్బర్బాగ్ను ఎడ్యుకేషన్ హబ్గా తీర్చిదిద్దే బాధ్యత నాదని అక్బర్ వాగ్ధానం చేశారు.




# సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం

- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఉప్పల శ్రీనివాస గుప్తా
- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**ఎల్బీనగర్ నవంబర్ 26 (మనం న్యూస్):** సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నూతన కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులుగా శ్రీధర సంపత్ గుప్త ఎన్నికయ్యారు. కొత్తపేట నాగోల్ రోడ్ లోని మిత్ర బంకీట్ హాల్‌లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఐ వి ఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ అశోక అగర్వాల్, ఐవిఎఫ్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..... ఎల్బీనగర్ వైశ్య సమాజం అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దానని, మరో మరో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎల్బీనగర్ నియోజకవర్గం 100% అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీకి ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీలో ఎల్బీనగర్ ప్రధాన కార్యదర్శిగా లింగ శ్రీనివాస్, కోశాధికారిగా డోగిపర్తి రాఘవేంద్ర, ఉపాధ్యక్షులుగా బ్రహ్మదేవర విద్యాసాగర్, సహాయ కార్యదర్శిగా నాళ్ల విజయ్ కుమార్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పబ్బా చంద్రశేఖర్, కోడిపాక నారాయణ, కట్ట రవీందర్, ఉప్పల స్వప్న, చందా భాగ్యలక్ష్మి, కటకం శ్రీనివాస్, చింతల రజనీకాంత్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు సంక నరేష్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు సీఎం కెసిఆర్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (మనం న్యూస్):** కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్ లో జరిగిన కాపు సంక్షేమ సంఘం కార్తీక వనభోజన కార్యక్రమానికి ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుగ, కేపీ వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ తోట చంద్రశేఖర్.. మాట్లాడుతూ కాపు సంక్షేమం కోసం, అభ్యుదయం కోసం కృషి చేసిన ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసీఆర్, కాపు సంక్షేమ భవనం కోసం హైటెక్ సిటీకి సమీపంలో 7 ఎకరాల భూమి కేటాయించిన మన సున్న నాయకుడు సీఎం కేసీఆర్, మనకోసం, మన సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు సీఎం కేసీఆర్, మన సంపూర్ణ మద్దతుతో ఐక్యతను చాటుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నంబర్ పై ఓటు వేసి మరో మారు బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ... గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మన, తమ బేధం లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని కాపు సంక్షేమ భవనం కోసం దేవేందర్ నగర్ లో 2000 గజాల స్థలం కేటాయించామని, ఎన్నికల అనంతరం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సంఘం సభ్యులు పరస పరమేశ్వరరావు, భగవాన్, కార్పొరేటర్ రావుల శేషగిరి, జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కుత్బుల్లాపూర్ కాపు సంక్షేమ సంఘం నాయకులు ఎం.ఎస్. వాసు, హెచ్ఎంటి సుబ్బారావు, దేగల కృష్ణమూర్తి, గొలిశెట్టి కృష్ణమూర్తి, పుప్పాల మల్లికార్జున్, మూర్తి, ఆంజనేయులు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం చేతిలో బీజేపీ, బీఆర్ఎస్‌లు కీలుబొమ్మలు



**మలక్‌పేట్, నవంబర్ 26 (మనం న్యూస్):** ఎంఐఎం పార్టీ చేతిలో కీలుబొమ్మలా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారని మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ఆదివారం సైదాబాద్ డివిజన్లోని ప్రెస్కాలనీ, న్యూ సైదాబాద్ కాలనీ, సాయిరాంనగర్, ఎల్ఐసీ కాలనీ, మాదవనగర్, కరణ్బాగ్ కాలనీలలో ఆయన పాదయాత్ర నిర్వహిస్తూ, ఇంటింటికి తిరుగుతూ ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అవసరం లేకున్న కాలనీలలోని రోడ్లను తవ్వి తిరిగి రోడ్డు వేయడం, మంచినీళ్లు, డ్రైనేజీ పైపులైన్లను కొత్తవి వేస్తామంటూ నమ్మిస్తూ తవ్వకాలు చేసి పాత పైపులు కూడా వేస్తున్నారంటూ స్థానికులు అక్బర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదరదర్శకమైన ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని, అవినీతి రహితంగా మేం బాధ్యతలు నిర్వహిస్తామని ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అక్బర్ కోరారు. ఎంఐఎం పార్టీకి అభివృద్ధి అంటే తెలియదని, రౌడీయిజం, గుండాయిజం, కబ్జాలు, బెదిరింపులు తెలుసని, పేద, మధ్య తరగతి ప్రజలకు చదువు ఉంటే బాగుపడుతారని వారిని విద్యకు దూరం చేసే దుర్బిద్ధి ఎంఐఎం పార్టీ సొంతమని హెద్దవా చేశారు. మలక్పేట్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎంఐఎం చెప్పినట్లు చేస్తారని, దారుసలాం ఎంఐఎం అఫీస్ నుంచి వచ్చే ఆదేశాలే బీజేపీ, బీఆర్ఎస్ అమలు చేస్తారని ఆరోపించారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలు ఒక వైపు కాంగ్రెస్ పార్టీ ఒక వైపు ఉన్నాయని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. విద్యావంతులైన ఓటర్లు ఉన్నారని, మూడు దఫాలుగా ఇదే జరుగుతున్నదన్నారు. ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని అక్బర్ కోరారు. మలక్పేట్లో ఎంఐఎం, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ ఉందని, ఎంఐఎంను ఓడించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందనే సత్యాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని అక్బర్ కోరారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి, నాయకులు గంట కృష్ణ, మదన్బాబు, రవి, రామరావు తదితరులు పాల్గొన్నారు.





# ఉప్పల్ నియోజకవర్గంలో జోరు పెంచిన కారు

- **వరుస సమావేశాలు, పాదయాత్రలతో నిత్యం ప్రజల్లో అభ్యర్థి బండారి, పెరుగుతున్న ప్రజాదరణ**







**ఉప్పల్, నవంబర్ 26 (మనం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ గౌడ సంక్షేమ సంఘంతో సమావేశమైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశమయ్యారు. ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ గౌడ సంక్షేమ సంఘంతో సమావేశమైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశమయ్యారు. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి గౌడ సంఘం మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. ఈత, తాటి చెట్ల పెంపకంతోపాటు పింఛన్, బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్‌లో అభివృద్ధి చేసి చూపిస్తా, నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా అంటు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గౌడ కులస్తులు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గౌడ సంఘం అధ్యక్షులు మేడల మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సువర్ణ కిష్టయ్య గౌడ్, గౌడ సంఘం నేతలు దేవేందర్ గౌడ్, విజయ్ చందర్ గౌడ్, పూర్ణచందర్ గౌడ్, రాజేష్ గౌడ్, పాండురంగం గౌడ్, కిష్టయ్య గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు



**కోటపల్లి, నవంబర్ 26 ( మనం న్యూస్):** పనిచేసే నాయకునికే పట్టం కట్టాలని ఒగ్లాపూర్ సీనియర్ నాయకులు రాజు, నరేందర్ రెడ్డి, రాములు లు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఓగులాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ అమలుపరిస్తున్న మేనిఫెస్టోను వివ రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కొంటూ పట్టిన అభివృద్ధిని కొట్లాడి తెచ్చుకున్న ప్ర త్యేక తెలంగాణ రాష్ట్రాన్ని 9 ఏళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధి ని చేసుకోవడం జరిగిందన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన స్వ చ్ఛత కనిపిస్తుందని అందుకు కేసిఆర్ సర్కారు పారిశుద్ధ్యం, ఇం టింటికి మంచినీరు, పండగలు వస్తే ప్రోత్సాహకాలు, రైతుల ను అభివృద్ధి పరిచేందుకు రైతుబంధు, రైతుబీమాతో పాటు పంటల్లో దిగుబడి సాధించేందుకు రైతు వేదికలు ఏర్పాటు చేసి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు ఓ అధికారిని నియ మించడం జరిగిందన్నారు. ఇలాంటి అవకాశం రైతులకు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. సామాన్యులను మొదలుకొని రైతులను అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ సర్కార్కే దక్కిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరు ఎన్ని అబద్ధాలు చెప్పినా నమ్మొ ద్దని అభివృద్ధిపరిచే టిఆర్ఎస్ పార్టీ నే గెలిపించుకునేందుకు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్య క్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కడదాం పైలెట్ని గెలిపిద్దాం



**యాలాల్, నవంబర్ 26 (మనం న్యూస్):** అభివృద్ధికి పట్టం కట్టి పైలెట్ ను గెలిపించి గులాబీ జెండాను తాండూర్ నియోజకవర్గంలో ఎగరవేయాలని గౌరవ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాతృమూర్తి వికారాబాద్ జెడ్పిటిసి ప్రమోదినీ దేవి అన్నారు. ఆదివారం యాలాల మండల కేంద్రంలో ఎంపీపీ బాలేశ్వర గుప్తా, యాలాల జడ్పిటిసి సంధ్యారాణి, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, సీనియర్ మహిళా నాయకురాలు శకుంతల లతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. అభివృద్ధికి పెద్దపీట వేసిన తన బిడ్డ, మీ బిడ్డ పైలెట్ కు భారీ మెజార్టీ అందించాలన్నారు. 30, 40 సంవత్సరాలు నుండి కానీ అభివృద్ధి కేవలం రెండు సంవత్సరాలలో సాధించిన ఘనత మీ బిడ్డ పైలట్ దేననిన్నారు. ప్రతి గ్రామానికి రూ. 50 లక్షల నిధులను అందించి అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నమ్మకాన్ని చూరగొని రాష్ట్రంలోనే అత్యధిక నిధులు తాండూరుకు తీసుకువచ్చిన ఘనత గౌరవ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దేనన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో పేదలను మోసం చేసింది





- అందెల శ్రీరాములు

**మహేశ్వరం, నవంబర్ 26 (మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని పలు తాండాల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు పూల వర్షం కురిపిస్తూ అందెల శ్రీరాములన్నకు మద్దతు తెలుపుతున్నారు. ఎంఐఎం కోటాలో మంత్రి పదవి పొందిన సబితా ఇంద్రారెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందని అందెల శ్రీరాములు తెలిపారు. దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకం అంటూ అన్ని రకాలుగా తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అందెల శ్రీరాములు ధ్వజమెత్తారు. బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కడారి జంగయ్య మరియు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# మోడీ నాయకత్వంలో భారతదేశం కీర్తి ప్రతిష్టలు పెరిగాయి

- కుత్బుల్లాపూర్ రోడ్షోలో పాల్గొన్న యూపీ సీఎం యోగి
- తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కలలు నాశనం చేసింది
- కాంగ్రెస్ హయాంలో ఉగ్రదాడులు జరిగాయి
- రౌడీ ఎమ్మెల్యే కావాలా? : కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 26(మనం న్యూస్):** నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలు పెరిగాయని ప్రపంచమంతా భారతదేశం వైపే చూస్తుందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్కు మద్దతుగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఆదివారం షాపూర్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగి మాట్లాడుతూ... భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలు నరేంద్ర మోడీ నాయకత్వంలో పెరిగాయని, బెదిరిస్తే బెదిరిపోదని ఇది నయ భారత్ అని అన్నారు కాంగ్రెస్ హయాంలో ఇదే రోజు ఉగ్రదాడులు జరిగాయని అన్నారు. అదే ఉగ్రవాదులపై నరేంద్ర మోడీ నాయకత్వంలో సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఉపేక్షించిందని, తెలంగాణ ప్రభుత్వం ఆర్గనైజ్ క్రైమ్స్, భూమాఫియా ఇసుక మాఫియా తో వ్యవస్థను నాశనం చేస్తుందని విమర్శించారు. యూపీలో బిజెపి ప్రభుత్వం రాకముందు హత్యలు దౌర్జన్యాలు దోపిడీలు జరిగాయని బిజెపి ప్రభుత్వం వచ్చాక అన్ని మారిపోయాయని అన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్నిటిని సరి చేస్తామని తెలంగాణ ప్రజలకు ఎప్పుడు మద్దతుగా ఉంటామని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో శ్రీశైలం గౌడ్ భారీ మెజారిటీ గెలిపించవలసిందిగా కోరారు. శ్రీశైలం గౌడ్ గెలిచిన తర్వాత అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి మీ అందరిని సాదరంగా ఆహ్వానిస్తానన్నారు.

### రౌడీ ఎమ్మెల్యే కావాలా... అభివృద్ధి చేసే నాయకుడు కావాలా...

అంతకుముందు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... గులాపూర్ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయని రౌడీ ఎమ్మెల్యే కావాలా? నిరంతరం అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడు కావాల అని ఓటర్లను ఉద్దేశించి, తనను ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.

